**పత్రికా ప్రకటన** **తేది.31-01-2017.**

# పేకాట కేసులో 19 మంది నిందితులకు మరియు వ్యభిచారం కేసులో ముగ్గురు నిందితులకు మూడు రోజుల పాటు జైలు శిక్ష.

ది.31.01.2017న మూడవ మెట్రోపాలిట్ మెజిస్ట్రేట్ గారు పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రదేశాలలో పేకాట ఆడుతున్న 19 మంది ముద్దాయిలకు మరియు కరెన్సీ నగర్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులకు మొత్తం 22 మంది నిందితులకు ఈ రోజు 3వ యం.యం.కోర్టులో ప్రతి ఒక్కరికి మూడు రోజులపాటు జైలు శిక్షను విధించారు.

వివరాల్లోకి వెళ్లితే... ది.27.01.2017న పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని కరెన్సీ నగర్‌లో వ్యభిచారం చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని అరెస్టు చేసి వారిని కోర్టుకు పెట్టడం జరిగింది. మరియు ది.29.01.2017న పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రదేశాలైన రామలింగేశ్వర నగర్‌లో పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.1500/- నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది. మరియు రామవరప్పాడు సమీపంలో ఒక ఇంటిలో పేకాడుతున్న 8 మందిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.8,700/- నగదును స్వాధీనం చేసుకున్నారు.

ఈ రోజు పై కేసులలో అదుపులోనికి తీసుకున్న 22 మందిని కోర్టులో హాజరుపరచగా వారికి 3వ యం.యం. కోర్టువారు విచారించి ప్రతి ఒక్కరికి మూడు రోజులపాటు జైలు శిక్షను విధించారు.

---xx---